మండల ఉపాధ్యక్షులు ఎడ్ల అసిరయ్య మృతి

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం పెద్దలంబ ఎంపీటీసీ మండల ఉపాధ్యక్షులు రెండు ఎడ్ల అసిరయ్య 85ఆదివారం తెల్లవారుజామున తన స్వగ్రామం అన్నపురంలో మరణించారు. ప్రస్తుత ఎంపీటీసీగా కొనసాగుతున్నారు గతంలో రెండు దఫాలుగా అన్నపురం పంచాయతీ సర్పంచ్ గా సారవకోట సహకార సంఘం ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం మండల ఉపాధ్యక్షులుగా పనిచేస్తూ మరణించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చివరగా మరణించారు అనేకమంది నేతలతో పరిచయాలు ఉన్న ఈ వ్యక్తి మరణం గ్రామం తో పాటు పరిసర ప్రాంత ప్రజలు విచారణ వ్యక్తపరిచారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఒక కుమార్తె కలదు.

ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలి

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అన్నారు. ప్రముఖ సామాజిక, వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న క్రిస్టల్ ప్యాలెస్ కు చిన్న జీయర్ స్వామీజీ ఆదివారం వచ్చారు. స్వామివారిని సూర శ్రీనివాసరావు, సరితారాణి దంపతులు గజమాల వేసి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా ప్యాలెస్ లో పూజలు నిర్వహించి అనంతరం భక్తులతో మాట్లాడారు. హైందవ ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని ఆరాధించాలని అప్పుడే సంపూర్ణమైన, ఆరోగ్యకరమైన మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. నేటి ఒత్తిడి ప్రపంచంలో దైవచింతన ఒక్కటే ప్రశాంతతకు మార్గమని వివరించారు. ఇటీవల దేశంలో నిర్వహించిన మహాకుంభమేళాల%శ్రీ%ను ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఎందరో వచ్చి కుంభమేళాలో స్నానాలు ఆచరించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. మంచి ఆలోచనలతో మెలిగే వారికి ఎల్లప్పుడూ మంచే జరుగుతుందని, స్వార్థ బుద్ధితో మిలిగితే తీవ్ర నష్టాలు ఎదురవుతాయని వివరించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- మహిళలు సేవల్లో ముందు ఉండడం అభినందనీయం
- ప్రముఖ వైద్యులు,జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రక్తదానం ప్రాణదానంతో సమానం అని, తోటి వ్యక్తి ప్రాణాలను రక్షించేందుకు ప్రతి ఒక్కరూ రక్తదాతలు కావాలని జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నగరంలోని డే అండ్ నైట్ కూడలిలో ఉన్న న్యూ బ్లడ్ బ్యాంక్ శ్రీకాకుళంలో అమ్మ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అంధవరపు జ్యోతిర్మయి ఆధ్వర్యంలో రక్తదాన దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దానేటి శ్రీధర్ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రక్తం కొరత ఏర్పడుతుందని ఈ విషయాన్ని గ్రహించిన ఓ మహిళ రక్తదాన శిబిరం నిర్వహించేందుకు పూనుకోవడం అభినందనీయమని అన్నారు. సమాజంలోని సమస్యలు మనకి భారం కావాలి కానీ మనం సమాజానికి భారం కాకూడదు అని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం ఆయా రంగాల్లో రాణిస్తున్న మహిళలను శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంస్థల ప్రతినిధులు కొంక్యాన మురళీధర్, గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగినాయుడు, జైశ్రీరామ్, దూసి సంతోష్, తొత్తిడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశయన చైతన్య దీపిక నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట కేంద్రంగా విద్యా, సామజిక సేవా కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తున్న శ్రీశయన చైతన్య దీపిక సంస్థ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం సోంపేట లో ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఏ వి రామకృష్ణ, అధ్యక్షులుగా దేవాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శిగా దుద్ది వీర్రాజు, గౌరవ సలహాదారుగా దుద్ది శ్రీనివాసరావు, ముఖ్య సలహాదారుగా డాక్టర్ వెంకటేష్, ఉపాధ్యక్షులుగా బీన ఆనంద్, పొడుగు కామేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : విద్యార్థులు పోటీ పరీక్షలకు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుభాష్ అన్నారు. ఆదివారం పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు హైస్కూల్ ను విడిచి వెళ్ళిపోతున్న తమ సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ప్రతిభ కనబరిచి మంచి మార్కులు తెచ్చుకుని చదువుకున్న హై స్కూల్ పేరు నిలబెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్కూల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైసీపీ మహిళా విభాగపు అధ్యక్షురాలుగా సుజాత పండా

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ కాశీబుగ్గకు చెందిన పండా సుజాత యాదవ్ జిల్లా వైసీపీ మహిళా విభాగపు అధ్యక్షురాలిగా ఆదివారం నియమితులయ్యారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. తితిలి తుఫాన్ సమయంలో జనసేన పార్టీ తరపున సర్వం కోల్పోయిన పేదలను సొంత నిధులతో ఆదుకున్నారు సుజాత పండా. స్థానిక జనసేన నాయకుల పోకడలు నచ్చక రాష్ట్ర మాజీ మంత్రి డా. అప్పలరాజు సమక్షంలో భర్త శ్రీనివాస్ పండాతో కలిసి వైసీపీలో చేరారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజుకు సుజాత పంట కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని, పార్టీ ఆదేశాలను పాటిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

అసంపూర్తిగా ఉన్న రహదారి పనులను పూర్తి చేయాలి

సామాజిక కార్యకర్త శ్రీనివాస పాడి

విశాలాంధ్ర - మందస : వైసీపీ ప్రభుత్వం పాలనలో ఐటీడీఏ నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల జంక్షన్ నుండి పెట్రోల్ బంక్ వరకు నిర్మించిన రహదారి ఇప్పటికీ కూడా పూర్తి కాలేదని సామాజిక కార్యకర్త శ్రీనివాస్ పాడి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్తిగా రోడ్డు నిర్మాణం చేయకుండా అధికారులు అసంపూర్ణంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారని, ఫుట్ పాత్ పనులు ఇప్పటి వరకు మొదలు పెట్టలేదన్నారు. కాలువల పనులు సగం చేసి వదిలేసారని, అస్తవ్యస్తంగా వేసిన డివైడర్ లతో పాటు ప్రమాద స్థలాలలో వేగ నిరోధకాలు గానీ హెచ్చరిక బోర్డు లు గాని ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రతి రోజూ రహదారి ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులలో చలనం లేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయ మన్నారు. ఈ సమస్యలపై అనేక మార్లు ఐటిడిఏకు తెలియజేసిన ఫలితం శూన్యమని అన్నారు. ప్రమాదాలు అరికట్టేందుకు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలతో పాటు హెచ్చరిక బోర్డులు యుద్ధ ప్రాతిదికన ఏర్పాటు చేయాలని ఐటీడీఏ అధికారులను శ్రీనివాస పాడి కోరారు.

ఘనంగా ప్రారంభమైన చక్రధర స్వామి వారి డోలోత్సవాలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి డోలోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కార్యక్రమాన్ని పొందల రాంబాబు సుప్రియ దంపతులు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన యండమూరి శికామణి భాగవతారినిచే హరికథ గానం ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ఇచ్ఛాపురం కు చెందిన లిటిల్ స్టార్స్ డాన్స్ ఈవెంట్స్ చే ప్రదర్శించిన డాన్స్ ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ఆదివారం ఉదయం స్వామివారికి పల్లకిలో తిరువీధుల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మీద ప్రమాదం... కింద ప్రాణం

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద చాట్ బండి, కొబ్బరి బొండాల రిక్షాలతో అమ్మకాలు జరుగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ క్రింద రిక్షాలు పెట్టే అమ్మకాలతో అక్కడికి వచ్చిన ప్రజలుకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పైన విద్యుత్తు ప్రమాదం ఉంచుకొని కింద ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్న రిక్షాల వారిపై స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఏ ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ సమీపంలో ఉన్న రిక్షాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

అసిరయ్య అంత్యక్రియల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి కృష్ణదాస్

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అన్నపురం గ్రామంలో ఆదివారం జరిగిన ఎడ్ల అసిరయ్య అంత్యక్రియల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి నరసన్నపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ధర్మాన కృష్ణ దాస్ హాజరయ్యారు. ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వృద్ధాప్యంలో కూడా అసిరయ్య వైఎస్ఆర్ పార్టీకి మా కుటుంబానికి ఎన్నో సేవలు అదించి ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని కృష్ణ దాస్ అన్నారు. ఆయన లేని లోటు మా పార్టీకి తీరని లోటుని అన్నారు అంత్యక్రియలు పూర్తయ్యే వరకు కృష్ణ దాస్ అక్కడనే ఉన్నారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, సర్పంచులు షణ్ముఖరావు ఆ పార్టీ నేతలు నక్క తులసీదాస్ పలువురు నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి

మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సి పాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలని మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు అన్నారు. ఆదివారం కాశీబుగ్గ 17వ వార్డు తిలక్ నగర్ లో గల డా.కణితి కేశవరావు హాస్పిటల్ వెనుక వీధిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సి.సి. రోడ్డు నాణ్యతను పరిశీలించారు. అలాగే స్థానిక డిగ్రీ కాలేజ్ రోడ్డు జంక్షన్ వద్ద ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న కాలువ పనుల నాణ్యతను పరిశీలించి, ప్రతిరోజు విధిగా వాటరింగ్ చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. కాశీబుగ్గ 14వ వార్డు, మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణమవుతున్న మేజర్ కాలువ విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులను వేగవంతం చేసి పనులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ మరియు ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. మన గౌరవ కమిషనర్ శ్రీ నడిపేన రామారావు ఆ తదుపరి కొన్ని వార్డులలో ముఖ్యంగా, నెహ్రూ నగర్, సత్యసాయి బాబా మందిర్ వెనుక పారిశుద్ధ్య పరిస్థితిని సమీక్షించి, మెరుగైన పారిశుధ్యమును మున్సిపాలిటీ ప్రజలకు అందించటం ద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.

సారవకోట హై స్కూల్ గ్రౌండ్‌లో వృధాగా పడి ఉన్న జల్ మిషన్ పైపులు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలో సారవకోట ప్రజలకుజల మిషన్ పథకం ద్వారా ఇంటింటా త్రాగునీరు అందించాలని ప్రభుత్వ సంకల్పం నేటికీ అమలు కాకపోవడంతో అనేక విమర్శలు విని పిస్తున్నాయి. దీనికోసం గ్రామ పొలిమేరలో ఉజ్జయిని అమ్మవారు ఆలయ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులు సిద్ధంగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు. ఇంటింటా కొళాయిలు ఏర్పాటు చేయడం కోసం లక్షలాది రూపాయలు విలువచేసే పైపులు వృధాగా సారవకోట జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో పడి ఉండడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు సారవకోట గ్రామ ప్రజల చిరకాల వాంఛ ఇంటి ఇంటాకుళాయి లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక సర్పంచ్ కోరుకొండ శంకర్ బాబు, నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి దృష్టికి తీసుకువెళ్లగా త్వరలో పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.

శంకరరావును వరించిన అవార్డులు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్య ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా బొరివంక లోని ఎస్ ఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవం మరియు సన్మాన కార్యక్రమానికి చైర్పర్సన్ పీరియా విజయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన విధి నిర్వహణలో చేసిన సేవలు గాను అలాగే స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేసిన సేవలు గాను గుర్తించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి మూడు అవార్డులను అందజేశారు. వీటిని చైర్పర్సన్ విజయమ్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఆనంగి రామకృష్ణ, చేతుల మీదుగ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, ఎన్జీవోలు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

బూర్జ మండలంలో 455 రోడ్డు పనులకు నిధులు

ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండల పరిధిలోని వివిధ గ్రామాలను కలుపుతూ 455 రోడ్డు పనులకు ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలం లోని 450 రోడ్డు పనులకు గాను 4143 లక్షల రూపా యలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథ కం నిధులు మంజూరు అయ్యాయని వివరించారు. ఈ నిధులతో మండలంలోని అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నిధుల విడుదల చేసినందుకు రవికుమార్ అభినందనలు తెలిపారు.

అలుదులో పారిశుద్ధ్య నిర్మూలన జరిగేనా...?

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అలుదు పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమం నెరవేరేనాఅనే విమర్శలు వినిపిస్తున్నాయి. నరసన్నపేట ఒడిస్సా ప్రధాన హైవే పక్కన నిరంతరం బహిర్భూమి కార్యక్రమం దారుణంగా జరుగుతుందని అలాగే రహదారి ప్రక్కన చెత్తా చెదారం వేయడంతో రోడ్డు వెంబడి ప్రయాణం చేయడానికి ఇబ్బందిగా ఉంటుందని పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తపరిచారు. ఇటువంటి దారుణం మండలం కొన్ని గ్రామాల్లో జరుగుతుందని వడ్డిన వలస కుమ్మరి గుంట కొన్ని ప్రాంతాల్లో జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. అధికారులు అనేక సార్లు వారి సంఖ్య నిర్మూలన చేపడుతున్నప్పుడు ఇదే పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు విసురుతున్నారు. ముఖ్యంగా వీరికి మరుగుదొడ్లు లేనందున ఆరుబయట మూత్ర విసర్జన కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్థానికులనుకుంటున్నారు. ప్రధాన రహదారి పక్కన ఇటువంటి ఇబ్బంది ఉండడం విచారకరమని దీనిపై ఉన్నత స్థాయి అధికారులు సరైన నిర్ణయం తీసుకొని పరిష్కరించాలని పలు ప్రాంతాల వారు కోరుతున్నారు.

ఎట్టకేలకు పురుషోత్తకర్ర గోవర్ధనపురం రోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర - జలుమూరు : గత కొన్ని దశాబ్దాల కాలంగా రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడిన పురుషోత్తకర్ లంబ ప్రధాన రహదారి ఎట్టకేలకు పనులు ప్రారంభంతో ఆ ప్రాంత ప్రజల ఆనంద వ్యక్తపరస్తున్నారు. గతంలో అనేక దఫాలుగా అప్పటి నాయకులకు విన్నవించిన ఫలితం లేక పోయిందని వారు విమర్శిస్తున్నారు. కూటమీ ప్రభుత్వం వచ్చాక లక్షల రూపాయలు మంజూరు చేసి రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా చేపడుతున్నారు. మెటల్ వేసి కసరబుగ్గి వేసే సమయంలో వాట్రింగ్ తో రోలింగ్ చేస్తే మంచి బాగుంటుందని పలువురు అభిప్రాయ వ్యక్తపరిచారు. మెటల్ వేసి కొన్ని రోజులు విడిచిపెట్టడంతో ద్విచక్ర వాహనాలు ప్రయాణానికి కూడా ఇబ్బంది కలుగుతుందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.వి. రమణ

విశాలాంధ్ర - పలాస : మహిళలు స్వశక్తితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.వి.రమణ అన్నారు. సోమవారం మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్లకు వ్యాపార అభివృద్ధి,బ్యూటీషన్ మరియు ఎలక్ట్రీషన్ శిక్షణ తరగతులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ అనంతరం అందరిని హెరామ్ ట్రయాంగిల్ యాప్ లో ఆన్లైన్ చేయడం జరుగుతుందని, దీని ద్వారా శిక్షణ పొందిన అందరికీ ఉపాధి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమైఖ్య అధ్యక్షురాలు టి.రాజ్యలక్ష్మి, జీవన్, సిటీ మిషన్ మేనేజర్ పి.మోహన్ రావు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే చింతాడది ప్రచార యావ

- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
- వైసీపీ విమర్శలను తిప్పి కొట్టిన టీడీపీ నాయకులు



విశాలాంధ్ర - ఆమదాలవలస : తన వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసమే వైసిపి నాయకు లు చింతాడ రవికుమార్ టిడిపిపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారని ఇవన్నీ పిచ్చి ప్రేమ అని తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు తిప్పి కొట్టారు. ఆదివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకులు స్థాయి తెలుసుకుని మాట్లాడడం సరికాదని హితవు పలికారు. అమరావతి అభివృద్ధికి బడ్జెట్ ప్రవేశపెట్టారని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పైన, వాటిని సమర్థిస్తున్నారని ఎమ్మె ల్యే కూన రవికుమార్ పైన విమర్శలు చేయటం చింతా డ ది హేయమైన చర్యగా విమర్శించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో మూడు ముక్కలాటగా రాజధాని పై ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించిన ఘనత మీది కాదా అని నిలదీశారు. రాజధాని కోసం మాట్లాడే హక్కు వైసీపీకి లేదని స్పష్టం చేశారు. అభివృద్ధి చేస్తున్న నాయకులపై అవాకులు చవాకులు చేయటం తన నోటి దురుసుతనానికి అద్దం పడుతుందన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక రాజకీయ లబ్ధి కోసం అవగాహన లేని విమర్శలు చేయటం మానుకోవాలని హితవుపలికా రు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని మండల పార్టీ నాయకులు నూక రాజు స్పష్టం చేశారు. వైసిపి కాలంలో కనీసం అభివృద్ధి పనుల్లో భాగంగా తట్టెడు మట్టి చేసిన పాపాన పోలేద ని అటువంటి వారికి విమర్శలు చేసే హక్కు ఎక్కడ ఉంటుందని అన్నారు. గత పాలకులు కేంద్రం వద్ద మోకరిల్లి తమ కేసుల నుండి కాపాడుకోవడం కోసం ఢిల్లీ వెళ్లారు తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం రూపాయి నిధులు కూడా తెచ్చిన పాపాన్ని పోలేదన్నారు. కూట మి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నియోజక వర్గంలో సుమారు 300 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేస్తామని ఇంకా మరికొన్ని పనులు జరిపేం దుకు అధికారుల చర్యలు చేపడుతున్నారని వివ రించారు. బడ్జెట్పై అవగాహన లేకుండా వైసిపి నాయ కులు చింతాడ మాట్లాడటం తన బాధ్యతారాహిత్యా న్ని తెలియజేస్తుందని పట్టణ పార్టీ అధ్యక్షులు సంపద రావు మురళీధర్ రావు అన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్నామని ఉగాదికి మహిళలకు ఉచిత వసు ప్రయాణం, మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల అమలకు ఇప్ప టికే చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బూచి సరుబుజ్జిలి మధ్యలో 16 వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వ రంగ సంస్థ జెన్కో ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నామని ఇది పూర్తయితే వందలాదిమందికి ఉపాధి తొక్కుతోందని అన్నారు. స్థానికులకు ఉపాధి దక్కుతుంటే చూసి వార్వ లేక విమర్శలు చేయడం తగదన్నారు. ఉద్యోగాల కోసం మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి ఉందా అని ప్రశ్నించా రు. అభివృద్ధికి సంక్షేమానికి టిడిపి అంకితమై పని చేస్తుందని గుర్తు చేశారు. నీ దందా కోసం స్థానిక గిరిజ నులను రెచ్చగొట్టి వారి వద్ద నుండి దండుకుంటు న్నారని విమర్శించారు. ఇటీవల పొందూరు మండ లంలో నీ దందాపై స్థానికులు తరిమికొట్టినా ఇంకా నీకు సిగ్గు రాలేదా అంటూ ఆగ్రహించారు. నీ దందా కోసం ప్రజల్లో తప్పుడు భావాలను సృష్టించి నీ పార్టీకి నీకు చెడ్డ పేరు తెచ్చుకోకని బీసీ సెల్ అధ్యక్షులు తంగి గురయ్యా హితవు పలికారు. జిల్లా భౌగోళిక స్థితిగ తులు తెలుసుకొని అభివృద్ధి చేస్తుంటే విమర్శలు చేయడం తగదన్నారు. పింఛన్లు ఎవరివి తొలగించడం లేదని, అర్హులైన కొత్తవారికి అందిస్తామని అన్నారు. ఇప్పటికే మీకు ప్రజలు ప్రతిపక్ష స్థానం కూడా కల్పించ లేదని ఇటీవల జరిగిన సామాజిక ఎన్నికల్లో ప్రజా తీర్పును గుర్తు చేసుకోవాలని అన్నారు. తాము చేస్తు న్న తప్పులు ఏవైనా ఉంటే సద్విమర్శ చేస్తే సరి చేసు కుంటామని అన్నారు.

వార్షికోత్సవానికి ముస్తాబవుతన్న ఆంజనేయ స్వామి ఆలయం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం జోనంకి గ్రామంలో కొలువైయున్న అభయ ఆంజనేయ స్వామి పదవ వార్షికోత్సవం కోసం ముస్తాబవుతుంది. ఈనెల 12న వార్షికోత్సవం జరుపుకునేందుకు గ్రామస్తులు ఐకమత్యంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానన్నారు. 2015 మార్చి 12 ప్రతిష్ట జరిగిన ఈ ఆలయం ప్రతి ఏటా వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా జరిపించేందుకు యువకులు పెద్దలు కృషి చేస్తున్నారు.

సమాజ శ్రేయస్సే వాకర్స్ సంస్థలు లక్ష్యం

- నగర పాలక సంస్థ కమిషనర్ పివివిడి ప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ నిర్మాణానికి, శ్రేయస్సుకు పాటుపడే స్వచ్ఛంద సంస్థలో వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిలవడం ఎంతో గర్వంగా ఉందని శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాద్ అన్నారు. ఆదివారం శ్రీకాకుళం నగరంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్, స్టార్ వనితా వాకర్స్ క్లబ్ ల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ కాలంతో పాటు మనిషి జీవన శైలి కూడా మారుతుందని. ఉరుకుల పరుగుల జీవితంలో అనేక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నడక ఒక్కటే ఏకైక సాధనం అన్నారు. ఒకనాడు అరవై యేండ్ల వయసు దాటిన వారు మాత్రమే వాకింగ్ జాగింగ్ ఇతర వ్యాయామాలు చేసే వారని నేడు అందుకు విరుద్ధంగా అన్ని వయస్సు ల వారు నిత్య జీవితంలో వాకింగ్ ఒక భాగంగా చేసుకొని నడుస్తున్నారు అని అన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక రోగాల నుండి ఉపశమనం పొందాలంటే నడకే మార్గమని అన్నారు. “నడువు.. నడిపించు” అనే నినాదంతో అందరకీ సేవ చేసే భాగ్యం వాకర్స్ క్లబ్స్ కల్పిస్తున్నాయని ఇది ముమ్మాటికీ ఎంతో శుభపరిణామం అని కమీషనర్ కొనియాడారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ గవర్నర్ పీజీ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కర్రోతు సత్యం, ప్రకాశరావు.. గుడ్ల సత్యనారాయణ.. ఎలక్ట్ గవర్నర్ ఏ. తిరుపతిరావు.. ఆర్ట్స్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్, ఎన్ సి సి అధికారి డాక్టర్ యాళ్ల పోలినాయుడు. స్టార్ వాకర్స్ క్లబ్ ఫౌండర్ గేదెల ఇందిరాప్రసాద్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్. జోగినాయుడు, రత్నాల వరప్రసాద్, డాక్టర్ జి. నారాయణరావు, బీవీ రవిశంకర్, సుగంధం సంజీవరావు, చలపాక సూర్యారావు, గురు ఆనందరావు, గజెల్స్ వాసుదేవాచారి, జి. వాసుదేవరావు, ఎస్. ఉపేంద్ర, గోలీ సంతోష్ , ఎండ మోహన్ ..నందిగాన వెంకట కామేశ్వర రావు, మెట్ట ధనుంజయ భట్ల, స్టార్ వనితా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు వాసంతి, శాంతి, రామ్ బాయ్, గౌరీ, తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నూతన గవర్నర్ కె. మురళీధర్ సారధ్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. స్టార్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఇదే తెలుగు రాష్ట్రాల్లో అత్యుత్తమ సేవాక్లబ్ గా పేరుగాంచిన శ్రీకాకుళం స్టార్ వాకర్స్ క్లబ్ కు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడ్ల జగ్గారావు, కార్యదర్శిగా గోలీ ఉమామహేశ్వర రావు, కోశాధికారిగా బొడ్డేపల్లి ప్రసాద్ రావు,

ఉపాధ్యక్షులుగా బి. దేవీ ప్రసాద్, జోలీ వాకర్ గా ఎం. మల్లిబాబు, క్లబ్ సలహా మండలి సభ్యులుగా మరో తొమ్మిది మంది సభ్యులు ఎన్నికైనారు.. వీరు అంతా వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిబంధనలు మేరకు ప్రమాణ స్వీకారం చేశారు. స్టార్ వనితా వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం మహిళలను సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారుచేసేందుకు స్టార్ వాకర్స్ క్లబ్లో అనుబంధ సంస్థగా స్టార్ వనితా వాకర్స్ క్లబ్ అవతరించింది ఈ క్లబ్ కు రెండవసారి అధ్యక్షరాలుగా గేదెల లక్ష్మీ, కార్యదర్శిగా వి. వాసంతి, కోశాధికారిగా అడపా శాంతి ఎన్నికయ్యారు. ఇతర కార్యవర్గ సభ్యులుగా మరో తొమ్మిది మందిని ఎన్నుకున్నారు శ్రీనిధి మెడికల్ ప్లాజా వారి సారధ్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

ఉద్యోగ విరమణ పొందిన డ్రైవర్లకు సన్మానం

విశాలాంధ్ర - పలాస: పలాస ఆర్టీసీ డిపో బస్ డ్రైవర్లుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఇద్దరు డ్రైవర్లను ఆదివారం ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ఎస్ నాయుడు ఎస్పై సంతోష్ కుమార్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కోర్ల ఉమామహేశ్వరరావు నాగమణి. ఇంటి వెనుక.శ్యామ్ బాలమణి దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ నీతి నిజాయితీలతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఈ ఇద్దరు ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లు ఉన్నప్పటికీ,వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పటికీ విధి నిర్వహణను దైవంగా భావించి పని చేసి పలాస ఆర్టిసి డిపో అభివృద్ధికి కృషి చేసినందుకు డిపో మేనేజర్ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో, రాష్ట్ర యూనియన్ కార్యదర్శి సిహెచ్ వెంకట్రావు, డిపో అధ్యక్షులు, ఎంఏ రాజు, సిఐ సంతోష్ నాయుడు, డిపో మేనేజర్, ఆర్ఎస్ నాయుడు, డిపో కార్యదర్శి, ఏడి కుమార్, మరియు సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

పేద ప్రజలను వైద్య సేవతో ఆదరించాలి

విశాలాంధ్ర-పొందూరు: పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తే అది సాక్షాత్తు మాధవ సేవతో సమానమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు అన్నారు. స్థానిక దేవాంగుల కళ్యాణ మండపంలో ఆదివారం బిగ్ టీవీ సౌజన్యంతో భారీ ఎత్తున నిర్వహించే మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పై విధంగా అన్నారు. మానవసేవయే మాధవసేవగా భావించి అణగారిన పేదలందరికీ ఉచిత వైద్య సేవలు చేసేందుకు ముందుకు వచ్చిన అన్నెపు శశిధర్ హాస్పిటల్ వారి సౌజన్యానికి ఆయన అభినందించారు. ముఖ్యంగా శ్రామిక జనావళి నిలయమైన చేనేత వాడలో వైద్య సేవలు అందించడం ఎంతైనా అవసరమన్నారు. నరాలన్నీ నారజేసి నరజాతికి బట్టనేచిన చేనేత కార్మికులకు వైద్య సేవలకు గుర్తుకురావడం అదృష్టంగా భావిస్తున్నామని మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు మొగదాల రమణారావు అన్నారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో సేవ చెయ్యడమే మహాభాగ్యంగా భావించి సేవలందించడానికి సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు. తన తాతల తల్లుల నుండి ఇదే పుడమిపై విద్యా సేవలు అందించిన త్యాగాలు గుర్తు చేసుకుంటూ వారి ఆశయాలను నెరవేర్చే దశగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఆర్తోపెడిక్, ఈ ఎన్ టీ, గైనిక్ వైద్యులు, రోగులకు పరీక్షలు చేసి అవసరమైన మందులను అందించారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది రోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పొందూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, నెంబర్ 4 ఎంపీటీసీ ప్రతినిధి బాడాన శేషగిరి నాయుడు, మాజీ సాయిబాబా వీవర్ సొసైటీ అధ్యక్షులు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కాలెపు శ్రీనివాసరావు, మాజీ టౌన్ అధ్యక్షులు మద్దిల శ్రీనివాసరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు నానాజీ,మాజీ ఎంపీటీసీ కాలేపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలి

- శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అన్నారు. ప్రముఖ సామాజిక, వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న క్రిస్టల్ ప్యాలెస్ కు చిన్న జీయర్ స్వామీజీ ఆదివారం వచ్చారు. స్వామివారిని సూర శ్రీనివాసరావు, సరితారాణి దంపతులు గజమాల వేసి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా ప్యాలెస్ లో పూజలు నిర్వహించి అనంతరం భక్తులతో మాట్లాడారు. హైందవ ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని ఆరాధించాలని అప్పుడే సంపూర్ణమైన, ఆరోగ్యకరమైన మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. నేటి ఒత్తిడి ప్రపంచంలో దైవచింతన ఒక్కటే ప్రశాంతతకు మార్గమని వివరించారు. ఇటీవల దేశంలో నిర్వహించిన మహాకుంభమేళాల%శ్రీ%ను ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఎందరో వచ్చి కుంభమేళాలో స్థానాలు ఆచరించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. మంచి ఆలోచనలతో మెలిగే వారికి ఎల్లప్పుడూ మంచే జరుగుతుందని, స్వార్థ బుద్ధితో మిలిగితే తీవ్ర నష్టాలు ఎదురవుతాయని వివరించారు.

నిరాశ మిగిల్చిన బడ్జెట్..

- వైసిపి మహిళ జోనల్ ఇన్‌చార్జ్ బెందాళం పద్మావతి

విశాలాంధ్ర-కవిటి: అన్ని రంగాల వారికి ముఖ్యంగా మహిళలను, యువతులను, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రైతులకు భారీ నిరాశ మిగిల్చిన బడ్జెట్ ఇది అని వైసిపి మహిళా జోనల్ ఇన్‌చార్జ్ బెందాళం పద్మావతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ ఆడబిడ్డనిధి, 50 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ బీసీలకు పెన్షన్ ,నిరుద్యోగ భృతి వంటి కీలక హామీలకు కూడా బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు జరపలేదని ఆమె అన్నారు.ఎన్నికల ముందు చంద్రబాబు సూపర్ సిక్స్ తో సహా ఇచ్చిన హామీలు అన్ని అధికారంలో వచ్చిన వెంటనే అమలు చేస్తాన%శీ%టూ ప్రతి ఇంటింటికి వెళ్లి హామీ ఇచ్చారని తన ఎమ్మెల్యే అభ్యర్థుల చేత కరపత్రాలు కూడా ఇప్పించారు కానీ ఇప్పుడు అవన్నీ పక్కనపెట్టి బడ్జెట్లో సరైన నిధులు కేటాయింపు జరగలేదని వాటి ప్రస్తావన కూడా లేదని ఆమె అన్నారు. దేశంలోనే తొలిసారిగా ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ దివంగత వైయస్సార్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీని పూర్తిగా ఎత్తివేస్తున్నామని ఈ బడ్జెట్లో చెబుతూ ఆరోగ్య బీమా అని ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెడుతు న్నామని చెప్పకనే చెప్పారని అన్నారు. ఈ బడ్జెట్ చూసిన తర్వాత ప్రజలంతా మరొకసారి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేసు కుంటున్నారని తాను అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలో అన్ని పథకాలను దాదాపుగా అమలు చేశారని ,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించారని అన్నారు.ధరల స్థిరీకరణకు వైసీపీ ప్రభుత్వం రూ.3 వేల కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం కేవలం రూ .3 వందల కోట్లు మాత్రమే బడ్జెట్లో పెట్టిందని ఆమె అన్నారు. వాలంటీర్లకు 10000, పెళ్లికానుక లక్ష, పెట్రోల్ డీజిల్ ధర నియంత్రణ, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆటోడ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లు హెవీ లైసెన్స్ ఉన్న ప్రతి ఒక్క లారీ టిప్పర్ డ్రైవర్‌కు ప్రతి ఏటా ఆర్థిక సహాయం, చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఉన్నాయి కానీ ఇవేవీ బడ్జెట్లో ప్రస్తావించలేదని ఆమె తీవ్రంగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గత ప్రభుత్వం అమలు చేసిన మంచి పథకాలను వైయస్సార్ వసతి దీవెన, సున్నా వడ్డీ, పంట రుణాలు, ఉచిత పంట భీమా, డ్వాక్రా గ్రూపులకు సున్నా వడ్డీ, వైఎస్ఆర్ చేయూత, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ భీమా, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, వైయస్సార్ కాపు నేస్తం, వైయస్సార్ లానేస్తం, వైఎస్ఆర్ వాహన మిత్ర ,వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, జగనన్న తోడు ,జగనన్న చేదోడు ,పిల్లలకు ట్యాబులు, ఇంగ్లీష్ మీడియం ,నాడు నేడు , టీట్కో ఉచిత ఇల్లు వంటి పథకాలను చంద్రబాబు కూటమి ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి ఆయా వర్గాల జీవితాలను రోడ్లు పాలు చేశారని ఆమె తెలిపారు.బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు ప్రాధాన్యతలు ,లక్ష్యాలు వాటిని ఎలా చేరికోబోతున్నారు ,డబ్బులు ఎలా ఇస్తారో చెప్పాల్సింది పోయి గత ప్రభుత్వం మీద పడి ఏడుస్తున్నారంటే కూటమి ప్రభుత్వం పాలవపక్షంలో ఉన్నారా ప్రతిపక్షంలో ఉన్నారా ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆమె అన్నారు.

దాతలు సహకరిస్తే బ్రతుకుతాం

విశాలాంధ్ర -కవిటి: ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ మహమ్మారి వలన ఎన్నోకుటుంబాలు రోడ్డున పడ్డాయి. తాజాగా బల్లిపుట్టుగ గ్రామంలో ఒకే కుటుంబంలో తల్లి సావిత్రి దొలాయి ఆమె కుమార్డుకు కూడా ఈ వ్యాధి సోకడం బాధాకరం. వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో ఈ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం సోంపేట సామాజిక ఆసుపత్రిలో డయాలసిస్ జరుగుతుంది. ఆర్థిక పరంగా స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని కోరుతున్నారు. నిరుపేద కుటుంబానికి కబలించిన కిడ్నీ మహమ్మారి. ఒకే కుటుంబంలో తల్లి కొడుకులకు సోకిన వ్యాధి.వైద్యం చేయించుకు నేందుకు ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే.

బల్లిపుట్టుగ గ్రామంలో ఒకే కుటుంబంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న తండ్రి, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తల్లి , కొడుకులు లకు ఈ వ్యాధి సోకడం దురదృష్ట కరమైన సంఘటన. గ్రామానికి చెందిన సావిత్రి దొలై గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. అంతకు ముందు నుండి ఆమె కుమారుడు మేఘనాథ్ దలై గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం సోంపేట ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటూ కాలాన్ని నెట్టుకు వస్తున్నాడు. ఆర్థికంగా నిరుపేద కుటుంబం కావడం కాయ కష్టం చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకు వస్తున్న యజమాని ఇలా కిడ్నీ వ్యాధి బారిన పడటం, వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో తమ కుటుంబాన్ని ఆదుకోవాలని పలు స్వచ్ఛంధ సంస్థలను, యువజన సంఘాలకి కోరుతున్నారు. 9542193513 ఫోన్ పే నెంబర్ కు దాతలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ అమరులకు నివాళి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఉక్కు ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లో అసువులు బాసిన అమరులకు విశాఖ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఘన నివాళులు అర్పించింది. కూర్మ న్న పాలెం కూడలిలో శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ఉక్కు పూర్వ సీజీఎం ఎం.ఎస్. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై వర్గీకరణ ఉద్యమం లో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. తొలుత డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన ఉద్యమం లో అమరులైన వారిని స్మరించుకోవడం మాదిగల బాధ్యతని అన్నారు . మరో అతిథి ఉక్కు పూర్వ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. వసంత రావు మాట్లాడుతూ మాదిగ యువతకు ఉద్యమ స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత సీనియర్ నాయకులపై ఉందన్నారు. ఎంఈ ఎఫ్ అధ్యక్షులు అత్తోట రవికుమార్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు ఎంతాతి బాబు, డి.సంపూర్ణం ,జి.ప్రసాద్, ఎస్. రాజారావు, ఏ.దీపక్, కె.రాజశేఖర్ ,డి.రాజేష్ బాబు,కె వి రత్నం ,టి. సత్యనారాయణ, కె.సురేష్, ఎన్.అప్పారావు పాల్గొన్నారు.

జనసేన పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించబోయే జనసేన ఆవిర్భావ సభ పోస్టరును ఆదివారం ఆవిష్కరించారు. విశాఖపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సీనియర్ నాయకులు సంకు వెంకటేశ్వర రావు,శివప్రసాద్,కార్పొరేటర్ కందుల నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తల సమక్షంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ప్రజలలో జనసేన పార్టీ చేసే కార్యక్రమాలకు మంచి స్పందన వస్తోందన్నారు. జనసేనలో అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు జనసేన పార్టీ అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపడతారన్నారు.సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వంశీ అన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఇటీవల బ్రెయిన్ పెరాలసిస్ కు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న మండలంలోని చీమలవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి సింహాచలం కు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను ఆ సచివాలయ ఏఎన్ఎం అందించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు హయాం లో అలా గే ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవికుమార్ నిస్వార్థ పాలనలో చీమలవలస గ్రామానికి చెందిన చికిత్స పొందుతు గురుగుబెల్లి సింహాచలం బ్రెయిన్ పెరాలసిస్ కి గురై (తేదీ 27.2.25 న) రిమ్స్ లో (ఐ సి యు) లో ఉన్నారు. అతని పెన్షన్ ను గ్రామ సచి వాలయం ఏఎన్ఎం పి లీలావతి శనివారం రిమ్స్ లో చికిత్స పొందుతున్న సింహాచలం కు అందజేశారు. ఇందుకు గాను కుటుంబ సభ్యులు లీలావతి సేవలను కొనియాడుతూ, తెలుగు దేశం లో కె ఆర్ కె పాలనను అభినందించారు.

కేంద్ర మంత్రి కిషెన్ రెడ్డితో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం

విశాలాంధ్ర - కొత్తూరు: జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర్‌రావు ఆదివారం హైదారబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ఒక ప్రైవేట్ ఫంక్షన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కాసేపు శ్రీకాకుళం జిల్లా బీజేపీ పార్టీ తాజా రాజకీయాలపై ముచ్చటించినట్లు ఇక్కడ మీడియాకు బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెలిపారు.

పలాసలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న చౌదరి

విశాలాంధ్ర-పలాస: పలాసలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని శ్రీకాకుళం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న చౌదరి అన్నారు. ఆదివారం పలాస ఎంఎల్ఏ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున పడిపోతున్న గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. కబడ్డీ అత్యంత ప్రత్యేకమైన క్రీడ అని రాబోయే మే 16,17,18 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. కబడ్డీ క్రీడకు మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, జాయింట్ సెక్రటరీ రాపాక అప్పలస్వామి, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అప్పన్నపాలెంలో శ్రీ భూలోకమాంబను దర్శించుకున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 98వ వార్డు అప్పన్నపాలెంలో శ్రీ భూలోకమాంబ అమ్మవారు పండుగ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఇటీవల నూతనంగా నిర్మించిన ఆలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నం రెడ్డి అదీప్ రాజ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి యతిరాజుల నాగేశ్వరరావు, 97వ వార్డు వైసీపీ అధ్యక్షుడు మెంటి మహేష్, పార్టీ నాయకులు చిప్పల చందు, పీతల అప్పలరాజు, జగదీష్, విష్ణుమూర్తి, మాజీ సింహాచలం ట్రస్ట్ సభ్యులు సురిశెట్టి సూరిబాబు, దాసరి సత్తిబాబు, రాపర్తి మాధవరావు, రాంబాబు, రఘు, హరి తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.